## ఉపాధ్యాయుల సంక్షేమానికి కృషి

- ఎమ్మెల్సీ కూర రఘోత్తంరెడ్డి
- పీఆర్టీయూ జిల్లాశాఖ సర్వసభ్య సమావేశం



పద్మనాయక కళ్యాణ మండపంలో నిర్వహించిన పీర్టీయూ సర్వసభ్య సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ కూర రఘోత్తంరెడ్డి

తెలంగాణ చౌక్, అక్టోబర్ 13: ఉపాధ్యాయుల సంక్షేమానికి పీర్టీయూ కృషి చేస్తున్నదని ఎమ్మెల్సీ కూర రఘోత్తంరెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని పద్మనాయక కళ్యాణ మండపంలో పీర్టీయూ జిల్లా శాఖ ఆధ్వర్యంలో సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ, జిల్లాలో విద్యారంగ అభివృద్ధికి కృషి చేసిన మంత్రి కేటీఆర్‌కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ప్రభుత్వ విద్యను బలోపేతం చేసుకుంటూ, విద్యార్థుల నమోదు శాతాన్ని పెంపొందిస్తూ భవిష్యత్‌తరాలకు నాణ్యమైన విద్యను అందించాలని సూచించారు. జిల్లా కేంద్రంలో పీర్టీయూ సంఘ భవన నిర్మాణ ఏర్పాటు కోసం మంత్రి కేటీఆర్ దృష్టికి తీసుకెళ్లనున్నట్లు తెలిపారు. ఉపాధ్యాయులకు బదిలీలు, ప్రమోషన్లు కల్పించడంలో పీర్టీయూ ఉపాధ్యాయ సంఘం కీలక పాత్ర వహించిందన్నారు. అనంతరం ఇటీవల గెజిటెడ్ హెడ్ మాస్టర్లగా ఉద్యోగోన్నతి పొందిన పలువురు ఉపాధ్యాయులను సన్మానించారు. ఇక్కడ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఆకునూరి శంకరయ్య, జిల్లా అధ్యక్షుడు గన్నమనేని శ్రీనివాస్‌రావు, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎడ్ల కిషన్, జాలి మహేందర్, మహేశ్, నవీన్, శ్రీనివాస్, మల్లారెడ్డి ఉన్నారు.

## 'సంక్షేమ పథకాలతోనే బీఆర్ఎస్‌లో చేరికలు'



చీకోడులో గోపాల్‌రావు ఆధ్వర్యంలో బీఆర్ఎస్‌లోకి చేరిన యువకులు

ముస్తాబాద్, అక్టోబర్ 13 : సీఎం కేసీఆర్ ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలతోనే బీఆర్ఎస్ పార్టీలో యువత చేరుతున్నారని ఆర్బీఎస్ మండల కన్వీనర్ కల్వకుంట్ల గోపాల్‌రావు పేర్కొన్నా రు. మండలంలోని చీకోడులో ఎన్నికల ప్రచారంలో భాగంగా గ్రామంలోని 20 మంది యువకులు బీఆర్ఎస్‌లో చేరగా వారికి గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఏఎంసీ చైర్మన్‌గా తొలిసారిగా గ్రామానికి వచ్చిన ఆక్కరాజు శ్రీనివాస్‌తో పాటు సెస్ డైరెక్టర్ సందుపట్ల అంజిరెడ్డి, గోపాల్‌రావు, సర్వర్ పాషా, మనోహర్‌ను గౌడ సంఘం నాయకులు సన్మానించారు. ఇక్కడ గీత కార్మికులతో పాటు బీఆర్ఎస్ నాయకులు ఉన్నారు.

## నోడల్ అధికారుల నియామకం

- ఉత్తర్వులు జారీ చేసిన కలెక్టర్ అనురాగ్ జయంతి

కలెక్టరేట్, అక్టోబర్ 13 : అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో భారత ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు జిల్లాలో నోడల్ అధికారులను నియమించినట్లు జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ అనురాగ్ జయంతి శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. నోడల్ అధికారులుగా జిల్లా విద్యాధికారి ఏ రమేశ్‌కుమార్(మ్యాన్‌పవర్ మేనేజ్‌మెంట్), సీపీవో పీబీ శ్రీనివాసచారి(ట్రైనింగ్ మేనేజ్‌మెంట్), మున్సిపల్ కమిషనర్ ఎండీ ఆయాజ్(మెటీరియల్ మేనేజ్‌మెంట్), డీటీవో వై కొండల్‌రావు(ట్రాన్స్‌పోర్ట్ మేనేజ్‌మెంట్), లేబర్ అధికారి ఎండీ రఫీ(సైబర్ సెక్యూరిటీ), ఏడీఆర్‌డీవో రవికుమార్(స్వీప్), ఎస్పీ అఖిల్‌మహాజన్(లా అండ్‌ఆర్డర్ అండ్ సెక్యూరిటీ ప్లాన్), పౌరసరఫరాల మేనేజర్ ఏజీ.జితేంద్రప్రసాద్(ఎంసీసీ), ట్రెజరీ అధికారి కె.నీరజ(ఎక్స్‌పెండిచర్ మానిటరింగ్), జిల్లా సంక్షేమాధికారి పీ లక్ష్మీరాజం(బ్యాలెట్ పేపర్, పోస్టల్ బ్యాలెట్, ఈటీపీబీఎస్) , డీపీఆర్‌వో ఎం దశరథం (మీడియా(ఎంసీఎంసీ), సీపీవో పీబీ శ్రీనివాసచారి(కమ్యూనికేషన్ ప్లాన్), డీసీఈవో గీత(ఎలక్టోరల్ రోల్స్), ఏడీ టెక్స్‌టైల్స్ ఎం సాగర్(వోటర్ హెల్ప్‌లైన్), ఏడీ మైన్స్ ఆర్ఐ ఎస్ సైదులు(అబ్జర్వర్స్) నియామకమయ్యారు.

# కేసీఆర్ సభను విజయవంతం చేయండి

- టీపీటీడీసీ చైర్మన్ గూడూరి ప్రవీణ్, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య



సిరిసిల్ల టౌన్: 25 వ వార్డు సమావేశంలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ పట్టణాధ్యక్షుడు జిందం చక్రపాణి

సిరిసిల్ల టౌన్, అక్టోబర్ 13 : జిల్లా కేంద్రంలో ఈనెల 17న జరుగనున్న ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రజా ఆశీర్వాద సభను విజయవంతం చేయాలని బీఆర్ఎస్ నాయకులు పిలుపునిచ్చారు. ఈ మేరకు శుక్రవారం పట్టణాధ్యక్షుడు జిందం చక్రపాణి ఆధ్వర్యంలో స్థానిక 25వ వార్డులో నిర్వహించిన సమావేశంలో టీపీటీడీసీ చైర్మన్ గూడూరి ప్రవీణ్, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య పాల్గొని మాట్లాడారు. రాబోవు అసెంబ్లీ ఎన్నికల్లో మంత్రి కేటీఆర్‌కు మరోసారి భారీ మెజార్టీని అందించాలని పిలుపునిచ్చారు. స్వరాష్ట్రంలో ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో అన్ని వర్గాల ప్రజలకు ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందించారన్నారు. మంత్రి కేటీఆర్ ప్రత్యేక కృషితో జిల్లా అభివృద్ధిలో రాష్ట్రంలోనే అగ్రభాగాన నిలిచిందన్నారు. ప్రజలందరూ సభకు భారీ సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఇక్కడ పట్టణ కార్యదర్శి మ్యాన రవి, ఉపాధ్యక్షుడు సత్తార్, కౌన్సిలర్ కుడిక్యాల రవికుమార్, బీఆర్ఎస్‌వై పట్టణాధ్యక్షుడు సుంకపాక మనోజ్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.



ముస్తాబాద్: తుర్కపల్లిలో మట్లాడుతున్న ఎంపీపీ జనగామ శరత్‌రావు, జడ్పీటీసీ గుండం నర్సయ్య

## అభివృద్ధి ప్రదాతకు అండగా నిలువాలి

ముస్తాబాద్, అక్టోబర్ 13 : అభివృద్ధి ప్రదాత సీఎం కేసీఆర్‌కు అండగా నిలిచి సిరిసిల్లలో నిర్వహించే ప్రజా ఆశీర్వాద సభను జయప్రదం చేయాలని ఎంపీపీ జనగామ శరత్‌రావు, జడ్పీటీసీ గుండం నర్సయ్య సూచించారు. శుక్రవారం మండలంలోని ఆవునూర్, తుర్కపల్లితోపాటు పలు గ్రామాల్లో పార్టీ శ్రేణులు నిర్వహించిన సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ఈనెల 17న సిరిసిల్లలోని మొదటి బైపాస్ రోడ్‌లో నిర్వహించే సీఎం కేసీఆర్ సభకు ప్రజలు అత్యధిక సంఖ్యలో హాజరయ్యేలా ప్రతి కార్యకర్తా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఇక్కడ బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు బొంపల్లి సురేందర్‌రావు, సర్పంచులు, ఎంపీటీసీలు, గ్రామాధ్యక్షులు పాల్గొన్నారు.

## సీఎం సభను సక్సెస్ చేయాలి

ఎల్లారెడ్డిపేట, అక్టోబర్ 13: ఈనెల 17న సిరిసిల్లలో జరిగే సీఎం బహిరంగ సభను సక్సెస్ చేయాలని బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు వర్స కృష్ణహరి పిలుపునిచ్చా రు. శుక్రవారం దుమాల, అక్కపల్లి, బుగ్గరాజేశ్వరతండా, కిష్టూనాయక్‌తండా, రాజన్నపేట, అల్మాస్‌పూర్, గొల్లపల్లిలో ముఖ్య కార్యకర్తల సమావేశానికి హాజరై మాట్లాడారు. ఇక్కడ జడ్పీటీసీ చీటి లక్ష్మణ్‌రావు, ఎంపీపీ పిల్లి రేణుక, ఏఎంసీ చైర్మన్ ఎలుసాని మోహన్, పీఏసీఎస్ చైర్మన్ గుండారపు కృష్ణారెడ్డి, నాయకులు అందె సుభాశ్, కొండ రమేశ్‌గౌడ్, గుల్లపల్లి నర్సింహారెడ్డి, కదిరె శ్రీనివాస్, బట్టురాజు, అజ్మీరా తిరుపతి నాయక్, అజ్మీరా రజిత, భూక్యా ప్రభునాయక్, ఎరుపుల స్వామి, అందె సురేశ్, బుగ్గ కృష్ణమూర్తి, కొండ ఆంజనేయులు, ఎండీ జబ్బార్, గోగూరి శ్రీనివాస్ రెడ్డి, మురళీ మోహన్,నమిలికొండ శ్రీనివాస్, రవినాయక్, కమలాకర్‌రెడ్డి,పిల్లి కిశన్ ఉన్నారు.



ఎల్లారెడ్డిపేట : బుగ్గరాజేశ్వర తండాలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ నాయకులు



గంభీరావుపేట : మల్లారెడ్డిపేటలో రైతులతో మాట్లాడుతున్న సెస్ డైరెక్టర్ నారాయణరావు

## ప్రతి ఇంటి నుంచి తరలి రావాలి

గంభీరావుపేట, అక్టోబర్ 13: అభివృద్ధి ప్రదాత ముఖ్యమంత్రి కేసీఆర్ సభకు మండలంలోని ప్రతి ఇంటి నుంచి అన్ని వర్గాల ప్రజలు తరలిరావాలని సెస్ డెరెక్టర్ గౌరినేని నారాయణరావు తెలిపారు. మండలంలోని మల్లారెడ్డిపేట, గోరంటాల గ్రామాల్లో శుక్రవారం ఆయా కుల సంఘాలు, రైతులను స్థానిక నేతలతో సెస్ డైరెక్టర్ కలిసారు. ఈ నెల 17న సిరిసిల్లలో నిర్వహించనున్న బహిరంగ సభకు గ్రామాల వారీగా అధిక సంఖ్యలో తరలి రావాలని మల్లారెడ్డిపేటలో రైతులకు సూచించారు. గోరంటాలలో ముదిరాజ్, మున్నూరుకాపు, గౌడ సంఘ సభ్యులను కలిసి ఆహ్వానం పలికారు. కొత్తపల్లి పార్టీ కార్యాలయంలో నేతలు సమీక్ష సమావేశం నిర్వహించుకుని సభను విజయవంతం చేద్దామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు కొమిరిశెట్టి లక్ష్మణ్, వంగ సురేందర్‌రెడ్డి, లింగన్నగారి దయాకర్‌రావు, కమటం రాజేందర్, భూంపల్లి హన్మాండ్లు, సురేందర్, ఓరుగంటి నర్సింహులు, బాల్‌రెడ్డి, శెట్టి రవి, అక్కపల్లి రాజనర్సింహారెడ్డి, గుర్రం దేవాగౌడ్, గౌసొద్దీన్, సలీం, వెంకటేశ్ గౌడ్ ఉన్నారు.

## ఈవీఎం, వీవీప్యాట్‌ల నిర్వహణపై
# అవగాహన ఉండాలి

- జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ జయంతి



శిక్షణలో మాట్లాడుతున్న కలెక్టర్ అనురాగ్ జయంతి

కలెక్టరేట్, అక్టోబర్ 13 : ఎన్నికల విధుల్లో భాగంగా ఈవీఎం, వీవీప్యాట్‌ల నిర్వహణపై అధికారులకు అవగాహన కలిగి ఉండాలని కలెక్టర్ అనురాగ్ జయంతి అన్నారు. శుక్రవారం కలెక్టరేట్ మీటింగ్ హాలులో రిటర్నింగ్ అధికారులు, జిల్లా నోడల్ అధికారులు, సెక్టార్ అధికారులు, మాస్టర్ ట్రైనర్లు, తహసీల్దార్లు, మండల పంచాయతీ అధికారులకు ఈవీఎంల మేనేజ్‌మెంట్‌పై మాస్టర్ ట్రైనర్లు శిక్షణ ఇచ్చారు. ఈవీఎంల నిర్వహణపై పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా వివరించారు. పోలింగ్ ప్రారంభమయ్యే ముందు, పూర్తయిన తర్వాత చేయాల్సిన పనులపై డెమో శిక్షణ ఇచ్చారు. బ్యాలెట్ యూనిట్, కంట్రోల్ యూనిట్, వీవీప్యాట్ మిషన్ల అనుసంధానం, కమిషనింగ్, పోలింగ్ పూర్తయ్యాక సీల్ ఎలా వేయాలో వివరించారు. ఈవీఎం నిర్వహణలో తరచుగా వచ్చే సందేహాలను కలెక్టర్ నివృత్తి చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ అనురాగ్ జయంతి ఈవీఎం నిర్వహణపై భారత ఎన్నికల సంఘం మార్గదర్శకాలను వివరించారు. ఎన్నికల సంఘం నిబంధనలను తూ.చా. తప్పకుండా పాటించాలని సూచించారు. అధికారులకు ఆయన పలు సూచనలు చేశారు. ఎన్నికల సంఘం మార్గదర్శకాల మేరకు ఈవీఎం నిర్వహణ చేపట్టి ఎన్నికలను పారదర్శకంగా నిర్వహించాలని చెప్పారు. శిక్షణ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ ఎన్ ఖీమ్యానాయక్, సిరిసిల్ల, వేములవాడ ఆర్డీవోలు ఆనంద్‌కుమార్, మధుసూదన్, ప్రత్యేక ఉపకలెక్టర్ బీ గంగయ్య, మాస్టర్ ట్రైనర్లు మహేందర్‌రెడ్డి, శ్రీధర్, నూగురి దేవేందర్ పాల్గొన్నారు.